గిరిజనులు నివాసం ఉంటున్న గ్రామాలను దగ్గరలో ఉన్న పంచాయతీలలో చేర్పించాలి

మెట్టవలస ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి : మండల పరిధిలోగల కృపవలస సీయోను వలస దీవెన వలస రామన్న వలస గిరిజన గ్రామాలను దగ్గరలో ఉన్నటువంటి గోపాల్ రాయుడుపేట పంచాయతీలో చేర్పించాలని అలాగే గిరిజన సాగు చేస్తున్న భూములకు సాగు పట్టాల మంజూరు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వస్తున్నటువంటి పథకాలు గిరిజనులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని. అలాగే బొబ్బిలి మండలం మెట్టవలస గ్రామంలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ సోమవారం మండల తాసిల్దార్ డోల రాజేశ్వరరావు గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గిరిజనులు ఫారెస్ట్ భూముల్లో పోడు వ్యవసాయం చేసుకుంటూ అక్కడ నివాసం ఉంటున్నారని వారికి పట్టాలు మంజూరు చేసి వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని పలుమార్లు రెవెన్యూ యంత్రాంగానికి తెలియజేసిన వారి సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు చందంగా ఉందని తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు అలాగే మెట్టవలస గ్రామ హైవే రోడ్డుకు ఆనుకుని ఉన్న కొంత ప్రభుత్వ భూమిని ఒక రెవెన్యూ అధికారి అండదండలతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమణలు చేసి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని తక్షణమే రెవెన్యూ యంత్రాంగం స్పందించి ఏదైతే ఆక్రమణకు గురైన భూమిని సమగ్ర దర్యాప్తు నిర్వహించి. ఏదైతే కబ్జాకు గురైందో ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న సిపిఐ మండల కార్యదర్శి తాడంగి ఎండు దొర. సిపిఐ మండల నాయకులు సీతయ్య టింగు బీహెచ్. అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి బి.రవికుమార్ డిహెచ్పిఎస్ నియోజకవర్గం గర్భాపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గజపతినగరం : ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని గజపతి నగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య కోరారు సోమవారం వైఎస్ ఆర్సిపి కార్యాలయంలో ఈనెల 25న సీఎం జగన్ పర్యటనపై నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ శంకుస్థాపనకు విచ్చేయుచున్న నేపథ్యంలో ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలను ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్‌కు అరుదైన గుర్తింపు

జాతీయ స్థాయి వర్క్ షాప్‌లో పాల్గొన్న మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు అరుదైన అవకాశం లభించింది. పంచాయితీరాజ్ వ్యవస్థలో సుపరిపాలన అంశంపై జమ్ము కాశ్మీర్లోని శ్రీనగర్లో సోమ వారం ప్రారంభమైన మూడు రోజుల జాతీయ స్థాయి వర్క్ షాపులో ఆయన పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని జెడ్పీ చైర్మన్లందరికీ ఆయన ప్రాతినిధ్యం వహిస్తూ, రాష్ట్రం తరపున ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సుకు రాష్ట్రం తరపున పంచాయితీరాజ్ కమిషనర్ ఏ.సూర్యకుమారి, అడిషనల్ కమిషనర్ ఎం.సుధాకరరావు, విజయనగరం జెడ్పీ చైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు, చిత్తూరు జిల్లా పుంగనూరు ఎంపిపి భాస్కరరెడ్డి, ఎస్పిసి (ఐటి) బాలాజీ, తణుకు మండలం దువ్వ సర్పంచ్ ఏ.వెంకట సూర్యనారాయణ మూర్తి, ఎలమంచిలి మండలం పెనుమత్రు సర్పంచ్ కె.గోపి రాష్ట్రం తరపున హాజరయ్యారు. సుపరిపాలన ద్వారా సుస్థిరాభివృద్ధి సాధించడం, ప్రజలకు మెరుగైన పాలన, విద్య,వైద్య సదుపాయాలను అందించడం ఈ వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశ్యం. జాతీయ సదస్సులో పాల్గొన్న తరువాత, కేంద్ర పంచాయితీ రాజ్ శాఖా మంత్రిని, వివిధ రాష్ట్రాల ప్రజా ప్రతినిధులను, కేంద్ర ఉన్నతాధికారులను కలిసి, పలు అంశాలపై శ్రీనివాసరావు చర్చించారు. ఈ అరుదైన సదస్సుకు హాజరైన జెడ్పీ చైర్మన్ ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

సీతంలో జరిగిన ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ పారిశ్రామిక వేత్తల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నంకి చెందిన గ్రీన్ జాబ్స్ వ్యవస్థాపకులు తరుణ్ జామి, ది ట్విస్ట్ వ్యవస్థాప కురాలు శిల్పా వాడ్రేవుల ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో తరుణ్ జామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవస్థాపకత మరియు అనుకూలతల యొక్క ప్రాముఖ్యతను, మెలుకువలు తెలుసుకొని యువ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శిల్పా వాడ్రేవుల మాట్లాడుతూ వ్యర్థాల నుంచి నూతన ఉత్పత్తులను తయారు చేసే దిశగా యువత పరిశ్రమలను స్థాపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి.శశిభూషణరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి, ఈ.డి.సి. సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.రవి కిషోర్, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రవిబాబుని కలిసిన డీసీసీబీ చైర్మన్

విశాలాంధ్ర - వేపాడ : గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసి మొట్టమొదటి సారిగా విశాఖ విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కుంభా రవిబాబును డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు సోమవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా రవిబాబుకి పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. రవిబాబుతో తనకు గల అనుభవాలను నెమరు వేసుకుంటూ ఎస్ కోట ఎమ్మెల్యేగా కుంభా చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. చిన రాము నాయుడు నాయకత్వ లక్షణాలను ఎమ్మెల్సీ రవిబాబు కొనియాడారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎన్నికైన వార్డు మెంబర్

విశాలాంధ్ర - జామి : ఉపెన్నికలో వార్డు మెంబర్‌గా ఎన్నికైన లొట్లపల్లి పంచాయతీ వార్డు మెంబర్ పల్లగంగమ్మ, గ్రామ సర్పంచ్ ప్రతినిధి జె.సూరి దేముడుతో కలిసి సోమవారం గజపతి నగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యను మర్యాద పూర్వకంగా కలిసారు. వీరితోపాటు మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్ ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయాలని సూచించారు. జామి మండలంలో వైసీపీకి మంచి ఆదరణ ఉందని, దీనిని మరింత పెంచేలా పనిచేయాలని సూచించారు.

స్పందన ఫిర్యాదు దారులకు తక్షణ న్యాయం చేయాలి : ఎస్పీ దీపిక

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎం.దీపిక సోమవారం నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సు లో మాట్లాడి, వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు 36 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావువు, డిసిఆర్బీ సిఐ జె. మురళి, డిసిఆర్బీ ఎస్ఐ వాసుదేవ్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణంలో పాత బస్టాండ్ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయం 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ పనులను కమిటీ సభ్యులు చేపట్టారు. ఆలయ కమిటీ ఆహ్వానం వరకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆయన సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు సతీ సమేతంగా హాజరై ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే శంబంగి దంపతులకు ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆహ్వానం పలికారు. అనంతరం ఆంజనేయ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం నుండి 40 లక్షల రూపాయలు మంజూరు కావడంతో ఆలయ కమిటీ సభ్యులంతా హర్షం వ్యక్తం చేశారు.

పరిపాలన తీరు మెచ్చే పట్టం కట్టారు

విశాలాంధ్ర - గజపతినగరం : వైసీపీ ప్రభుత్వం పరిపాలన తీరు మెచ్చి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టారని గజపతినగరం ఎమ్మెల్యే అప్పల నరసయ్య అన్నారు. సోమవారం వైసీపీ కార్యాలయంలో ఇటీవల ఉప ఎన్నికల్లో విజయం సాధించిన వైసిపి అభ్యర్థులను అభినందించారు ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన డబ్బులు పంచిన విజయాన్ని ఆపలేకపోయారు అని అన్నారు రాబోయే ఎన్నికల్లోను వైసీపీ ప్రభంజనాన్ని ఆపలేరు అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాగతంగా బీజేపీ పటిష్టతపై దృష్టిసారించాలి

నియోజకవర్గ విస్తారక్ భూపతిరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయటంపై దృష్టి సారించారలని పార్టీ నాయకులకు ముఖ్య అతిథి, నియోజకవర్గ విస్తారక్ టి.భూపతిరావు పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు దాశెట్టి దాశరథి అధ్యక్షతన ఎస్.కోట పట్టణంలోని సాయి పైడిమాంబ కళ్యాణ మండపంలో బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, బూత్ కమిటీల నిర్మాణము, ప్రజా సమస్యలపై స్పందించడం వంటి విషయాలపై చర్చించామని సీనియర్ నాయకుడు సూర్యారావు సోమవారం వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి దొడ్డి సూర్యారావు, పార్టీ నాయకులు పదాల రవి, ఎలమంచిలి శారద, తనకాల పార్వతి దేవి, కాంతమ్మ, సిహెచ్ సూరిబాబు పాల్గొన్నారు.

'స్పందనకు' 214 వినతులు

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం ప్రజా వినతుల కార్యక్రమానికి 214 వినతులు అందాయి. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 145, ఆసుపత్రి సేవలకు సంబంధించి 04, తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించి 02, వైద్య ఆరోగ్య శాఖకు 05, పంచాయితీ శాఖకు 10, హౌసింగ్ 08, మున్సిపల్ 04, డి.ఆర్.డి.ఏ 11, గ్రామ వార్డు సచివాలయం శాఖకు 25 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్ నాగలక్ష్మి, జే.సి. మయూర్ అశోక్, డి.ఆర్.ఓ గణపతి రావు, డిప్యూటీ కలెక్టర్ లు ఎం.లావణ్య, సులోచన రాణి పాల్గొని వినతులు స్వీకరించారు. ఆయా వినతులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తప్పనిసరి : ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పిలుపునిచ్చారు. ఇక వైద్య సిబ్బంది, వైద్యులు మరింత అప్రమత్తంగా ఉండటంతో పాటు గ్రామాల్లో పర్యటించి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్.కోట మండలం, కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొట్టాం ఆసుపత్రి ద్వారా రోగులకు అందుతున్న సేవలు గురించి, ఆసుపత్రి పరిధిలోని అందుబాటులో గల ఔషధాలు, ఆసుపత్రిలో చేస్తున్న వైద్య పరీక్షలు, ఆసుపత్రి పరిధిలోని సచివాలయములలోని ప్రజలకు అందిస్తున్న 104 సేవలు, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ ప్రగతి, గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీసారు. అనంతరం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైద్యసిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ వైద్యానికి వచ్చే రోగులను నిర్లక్ష్యం చేయకుండా చికిత్స అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపట్ల నమ్మకం కలిగేలా వైద్య సేవలందించాలని సూచించారు. ప్రభుత్వాసుపత్రుల ద్వారా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం, దోమల వల్ల మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా లాంటి జబ్బులు ఎక్కువగా వస్తాయని, వీటి బారిన పడకుండా చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చనే విషయాలపై ప్రజలకు చైతన్యం కలిగించాలని కోరారు. ప్రతిరోజు మరిగించి చల్లార్చిన నీళ్ల తాగటం, తాజా ఆకుకూరలు, కాయ గూరలు, పండ్లు ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని అన్నారు. ఆసుపత్రికి సంబంధించిన ఏరియాలో వైద్యాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, స్థానిక నాయకులు చంద్రరావు, వైద్యాధికారులు, ఏ.ఎన్.ఎమ్ లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

IA. NOTICE. HG.05-09-2023
IN THE HONOURABLE COURT OF JUNIOR CIVIL JUDGE, SRUNGAVARAPUKOTA.
O.S. 79/2020 in I.A.190/2022 in I.A. 135/2023
Between: Bobbill Yerribabu died and others, ...petitioner/plaintiffs,
And:
Bobbili Sadhu, died and others, ... Respondents/Defendants
TO
R3-Bobbili Laxmi d/o late Sadhu. Ramabadrapuraagraharam village of Jami mandal in Vizianagaram dist.
R-4 Bobbili Trinadha w/o late Sadhu, Ditto.
Whereas the above named petitioner has instituted the above petition against you U/O 22 rule 04 of CPC for adding of legal heirs of late Boobili Sadhu, and so you are here by noticed to appear in the above said court in person or by a pleader duly instructed and to answer all questions relating the above petition, on this 5 day of September **2023 at 10-00** A.M in the above said court for your appearance, in the default of your appearance on above said date, the petition will be head and determined in your absence as exparty.
J.BHEEMASENARAO,
B RAMAKRISHNA,
R. SATYANARAYANA,
ADVOCATES

ఈనెల 25న గిరిజన యూనివర్సిటీ శంకుస్థాపన

- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి
- సాలూరు నియోజకవర్గం మెంటాడ మండలం రాక

విశాలాంధ్ర - సాలూరు టౌన్ : గిరిజనుల అభివృద్ధి దిశగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పిడిక రాజన్న దొర కొనియాడారు. సోమవారం సాలూరు పురపాలక సంఘం లో మంత్రి రాజన్న దొర, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో 25న ముఖ్యమంత్రి జగన్ రాకకు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గిరిజనుల స్నేహ స్వప్నంగా గిరిజన యూనివర్సిటీ అని అన్నారు. సాలూరు నియోజకవర్గం లో గిరిజన యూనివర్సిటీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ యూనివర్సిటీ ఏర్పాటుకు గతంలో పాచిపెంట,సాలూరు లో స్థలం పరిశీలించడం జరిగింది. కానీ కొన్ని కారణాలవల్ల అక్కడ ఏర్పాటు తిరస్కరించడం జరిగింది అన్నారు. అయితే ఇప్పుడు ఎట్టకేలకు మెంటాడ మండలం కుంటిన వలస, దత్తిరేజేరు మండలం గరీవలస గ్రామంలో పరిశీలించి అక్కడ ఏర్పాట్లకు సన్నాహం చేస్తున్నామని తెలియజేశారు. ఈనెల 25న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, శంకుస్థాపన చేయుటకు వస్తున్నారు అని తెలియజేశారు. ఈ పర్యటన ఏర్పాటు కొరకు అధికారులతో మాట్లాడి మండలాల వారీగా బస్సు సౌకర్యం కల్పించాలి. నియోజవర్గం మొత్తం మీద సుమారుగా 140 బస్సులు సౌకర్యం కల్పిస్తున్నాము. మంచినీళ్లు, భోజనాలు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, అభిమానులు,కార్యకర్తలు,నాయకులు, అందరూ పెద్ద ఎత్తున పాల్గొంటారని కావున ఏర్పాటులో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని సూచించారు. అలాగే పోలీస్ శాఖ వారికి పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేయాలని ఏ సంఘటనలకు దారి తీయకూడదని చాలా అప్రమత్తంగా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు, మునిసిపల్ చైర్ పర్సన్ పి.ఈశ్వరమ్మ, సిహెచ్ శ్రీనివాసరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ టౌన్, ఎమ్మార్వో బాలమురళీకృష్ణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులతో అధికారులు మాట్లాడి సమస్యను పరిష్కరించాలి : కలెక్టర్ నిశాంత్‌కుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీలు అందజేసిన వారితో అధికారులు నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు, జిల్లారెవిన్యూ అధికారి జె. వెంకట రావులతో కలసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యలను గురించిన వివరాలను సంబంధిత జిల్లా అధికారులనుండి అడిగి తెలుసుకొని సమస్యలకు పరిష్కారం చూపవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా, మండల, గ్రామ స్థాయిలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమం తమ సమస్యలను తెలియజేస్తూ అర్జీలు అందజేసిన వారితో అధికారులు నేరుగా మాట్లాడాలని, వారికి సంతృప్తికరమైన, నాణ్యత కలిగిన పరిష్కారం చూపించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు పలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 110 అర్జీలు అందజేసారు. గరుగుబిల్లి మండలం శివ్వాం గ్రామానికి చెందిన విభిన్న ప్రతిభావంతుడైన కోండ్రు రాములు హ్యాండ్ స్టిక్స్ కొరకు ధరఖాస్తు చేసుకొనగా వెంటనే మంజూరు చేసి జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు అందజేసారు. జియ్యమ్మవలస మండలం పిటి మండ, టికె జమ్ము, కొండ చిలకం పంచాయతీలో గ్రామ వాలంటీర్లకు ఉగాది కానుక సేవా మిత్ర గా ఎంపిక అయ్యారని, పారితోషకంగా రావలసిన 10,000/- రూపాయలు మంజూరు చేయాలని పిటి మండ, టికె జమ్ము, కొండ చిలకం పంచా యితీ గ్రామ వాలంటీర్లు దరఖాస్తు అందజేశారు. సాలూరు మున్సిపాలిటీ పరిధిలో సాలూరు జమీందారీ పూర్వికులచే స్థాపించబడిన శ్రీ సువర్చల సహిత ఆంజనేయస్వామి ఆలయంనకు చెందిన విలువైన ఆస్తిని వారి కుటుంబీకులు తమ సొంత ఆస్తిగా తప్పుడు సమాచారంతో అమ్మివేస్తున్నారని వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎన్. హరిరెడ్డి అర్జీ అందజేశారు. పార్వతీపురం మండలం కృష్ణపల్లి గ్రామంలో 2017-2018లో ఎన్.టి.ఆర్ గృహ నిర్మాణం పథకం కింద గతంలో 20 ఇళ్లు మంజూరయ్యాయని, ఆ ఇళ్లల్లో కొన్ని పూర్తి నిర్మాణం కాగా మరికొన్ని ఇళ్ల పనులు నిర్మాణ దశలో కొనసాగుతున్నాయని, గృహ నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని, ఆ కాలనీకి విద్యుత్తు లైన్లు, రోడ్డు, కాలువల వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని పార్వతీపురం నియోజకవర్గ జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ ఎ.మణి, పార్టీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. బలిజిపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పి. సునీల్ కుమార్ తన భూమిని ఆక్రమణ చేయుటకు కొందరు ప్రయత్నిస్తున్నారని, తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకం రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా ఉద్యాన అధికారి కెవిఎస్ఎన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయగౌరి, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీరరాజు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎండి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి

డివిజనల్ గణాంక అధికారి చిన్నిక్రిష్ణ

విశాలాంధ్ర - కురుపాం : మండలం లోని రైతులంతా తమ పంటలను ఈ క్రాఫ్‌లో తప్పనిసరి గా నమోదు చేసుకోవాలని డిఎస్వో చిన్నికృష్ణ సూచించారు. సోమవారం కురుపాం రైతు భరోసా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్స్‌కు పంటకోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు చేసు కుంటేనే రైతులకు పంటల బీమా వర్తిస్తుందని ఆయన తెలిపారు. వర్షాలకు వరి పంట నష్టపోతే రైతులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ ద్వారా నష్ట పరిహారం ఇస్తుందన్నారు. వరి పంటకు మాత్రమే ఇన్సూరెన్స్ వర్తిస్తుందని చిన్నిక్రిష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఏ.ఎస్.ఓ. రవిబాబు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలపై ఉద్యానవన సహాయకులకు శిక్షణ

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని పెదభోగిల రైతు భరోసా కేంద్రంలో మండల గ్రామ వ్యవసాయ, ఉద్యాన వన సహాయకులకు పంటకోత ప్రయోగాలపై డిప్యూటీ స్టాటికల్ ఆఫీసర్, మండల ఏ.ఎస్.ఓలు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్సూరెన్స్ క్లైమ్ అనేది ఈ పంట కోత ప్రయోగాలు ఆధారంగానే ఇవ్వటం జరుగుతుందని, 5 సంవత్సరాల ముందుఉన్న సాదారణ దిగుబడి ప్రాతిపదికన పంట దిగుబడి నష్టాన్ని అంచనా వేస్తారన్నారు. జిల్లాలో అధికంగా పండిస్తున్న పంటను బట్టి పంటకోత ప్రయోగాలు ఏపంటకు చేయాలని నిర్ణయించబడతాయని తెలియచేశారు. అదే విధంగా జిల్లాలో ఒకగ్రామం యూనిట్‌గా వరికి బీమా అమలు చేస్తున్నామని, ప్రతి 100 హెక్టార్లను ఒక యూనిట్‌గా తీసుకొని పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్నామన్నారు. వరి, గోగునార, చెరకులో 5లి5 మీటర్లు, కందిలో 10లి10 మీటర్ల ప్లాట్‌లో పంటకోత ప్రయోగం నిర్వహించాలని, సర్వే నంబర్ మరియు సబ్ డివిజన్ ద్వారా నైరుతి మూల దిశగా, వ్యతిరేఖ సవ్య దిశలో ప్లాట్ ఐడెంటిఫికేషన్ చెయ్యాలని, పంటకోత ప్రయోగాలకు గానూ నిర్దేశించబడిన యాప్ లో ఎంపికచేసిన రైతుల వివరాలను నమోదు చేయవలసి ఉంటుందన్నారు. పంట వెరైటీ బట్టి పంటకోత కోసే సమయాన్ని జాగ్రత్తగా వేయాలని తెలిపారు. అలాగే ఖరీఫ్-2023 ఇ-పంట నమోదు జియో కో ఆర్డినేట్స్‌తో చేయడం జరుగుతుందని రైతులందరూ గ్రామ వ్యవసాయ సహాయకులు దగ్గర తాము వేసిన పంటకు గాను పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి, డివైయస్ఓ, ఎడిఎ వెంకటేష్, ఏఎస్ఓ సతీష్, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఉద్యానవన సహాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడానికి కష్టపడి పనిచేయండి

- విజయ్‌చంద్ర, జగదీష్

విశాలాంధ్ర - సీతానగరం : రానున్న సాధారణ ఎన్నికలలో టీడీపీ గెలుపు కోసం చంద్రబాబును ముఖ్య మంత్రిగా చేయడానికి నిరంతరం కష్టపడి పనిచేయాలని టీడీపి నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్‌లు పిలుపునిచ్చారు. సోమవారం నాడు మండలంలోని అంటిపేట గ్రామంలో కొత్త ఇంచార్జి పరిచయ కార్యక్రమం, గ్రామంలోని ఎస్సీ వీదిలో సందర్శన, రామ మందిరం వద్ద సమావేశం నిర్వహించారు. టీడీపి వైపల్యాలని వివరించి అన్ని రంగాల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం వైపల్యం చెందడం జరిగిందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్నికలలో గద్దె దించాలని విజయ్ చంద్ర, జగదీష్ లుపిలుపునిచ్చారు. టీడీపీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ప్రపంచ, జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామాల పరిధిలో జరిగిన ప్రగతిని క్లుప్తంగా వివరించారు. విజయ్ 2047 గూర్చి వివరించారు. మహిళశక్తి ద్వారా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మహిళలు కోసం అమలు చేయనున్న పథకాలను వివరించారు. అనంతరం మహిళశక్తి వాహనం ద్వారా మహిళలకి టీడీపీ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయనున్న మహిళ పథకాలు గూర్చి మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవి వివరించారు. మహిళలు టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీదేవిలను అంటిపేట గ్రామస్తులు ఘనంగ సత్కరించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాల్, టీడీపి నియోజక వర్గ నేత గొట్టాపు వెంకట నాయుడు, ఐటీడీపి కో ఆర్డినేటర్ నారాయణరావు, శివ, అంటిపేట నేతలు ఏగిరెడ్డి భాస్కరరావు, పైల నాగభూషణరావు, పెంట సత్యంనాయుడు, పెంట సురేష్, తేరేజమ్మ గరికయ్య, పారినాయుడు, వెంకట నాయుడు, గౌరు నాయుడు, సాల హరి, బుడితి శ్రీను, సబ్బాన శ్రీను, బి.లక్ష్మణ, రామకృష్ణ, భాస్కరరావు, సూర్యనారాయణ, శంకరరావు, రెడ్డి సింహాచలం నాయుడు, దాసరి సింహాచలం, దనంజయ, తేలు శేఖర్, తిరుపతి, శంకరరావు మాస్టారు, సోమిరెడ్డి రమేష్, వై శ్రీరాములు నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
మంగళవారం 22 ఆగస్టు 2023

ఒక్కడే 12 ఇండ్లు దోచేసాడు .. 27తులాల బంగారు ఆభరణాలు, 6 కిలోల వెండి స్వాధీనం

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం పట్టణ పరిధిలో 12 ఇండ్లలో దొంగతనాలకు పాల్పడిన నేరస్థుడిని అరెస్టు చేసి, 27 తులాల బంగారు ఆభరణాలు, 6 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నట్లుగా విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు. విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. విజయగనగరం జిల్లా మెంటాడ మండలం కొప్పంగి గ్రామానికి చెందిన కె.శ్రీనివాసరావు ప్రస్తుతం విజయనగరం పట్టణంలో ఉడాకాలనీలో నివాసం ఉంటున్నాడని, గతంలో సిఆర్‌ఎఫ్ కానిస్టేబుల్గా 10ఏళ్లుగా పనిచేసి, ఉద్యోగం మానేసి, చెడు వ్యసనాలను అలవాటు పడి, సంవత్సరం కాలం నుండి విజయనగరం పట్టణంలోని ఉడాకాలనీ, బాబామెట్ట ఏరియాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నాడని విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు. విజయ నగరం జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక ఐపిఎస్., గారి ఆదేశాలతో నిందుతుడిని పట్టుకునేందుకు

విజయనగరం 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ఈ క్రమంలో ఆగస్టు 20న విజయనగరం 1వ పట్టణ పోలీసులకు పట్టణంలోని సాలిపేట ఏరియా గురజాడ పబ్లిక్ స్కూల్ రోడ్లో నిందితుడు శ్రీనివాసరావు పట్టుబడ్డాడన్నారు. విచారణలో నిందితుడు విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఉకాలనీ, ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 మరియు అలకానంద కాలనీలో - 7 నేరాలు, అదే విధంగా విజయ నగరం 2వ పట్టణపోలీసు స్టేషన్ పరిధిలో రింగురోడ్డు ఏరియా, బాబామెట్ట ఏరియాల్లో 5 నేరాలకు పాల్పడ్డాడన్నారు. గత సంవత్సర కాలం నుండి నిందితుడు విజయనగరం పట్టణంలో 12 నేరాలకు పాల్పడగా, అతని వద్ద నుండి సుమారు రూ. 25 లక్షలు విలువ చేసే 27 తులాల బంగారు ఆభరణాలు, ఆరు కిలోల వెండి వస్తువులను, దొంగతనం చేసేందుకు వినియోగించే పనిముట్లును కూడా రికవరీ చేసి, నిందుతుడిని రిమాండుకు పంపించామని విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు. ఈ కేసుల్లో నిందితుడు కె.శ్రీనివాస రావును అరెస్టు చేయుటలో క్రియాశీలకంగా పని చేసిన 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు, ఎస్ఐ వి. అశోక్ కుమార్, హెచ్.సి. ఎం. అచ్చిరాజు, కానిస్టేబుళ్ళు టి.శ్రీను, బి.శివ, బి.శంకరరావు, ఎన్. గౌరిశంకర్లను జిల్లా ఎస్పీ ఎం.దీపిక అభినందించారన్నారు. విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయనగరం సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీ ఆర్.గోవిందరావు, 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు, 2వ పట్టణ సిఐ ఎన్.హెచ్. విజయానంద్, ఎస్ఐలు వి.అశోక్ కుమార్, ఎస్. భాస్కరరావు మరియు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గోమాత రక్షణకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : 'గోమాతను రక్షించుకుద్దాం..." "సకల మానవాళి మనుగడను కాపాడుకుందామనే" నినాదంతో సోమవారం విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం హెూరెత్తిపోయింది. జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సేవ సంఘముల సమాఖ్య అధ్యక్షులు టీ.వీ.శ్రీనివాసరావు, అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు భమిడిపాటి రామ్ కుమార్ శర్మ, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టమూరి చంద్రశేఖరమ్ ఇచ్చిన పిలుపుతో జిల్లాలో ఉన్న బ్రాహ్మణులు, అర్చక పురోహితులు, సీనియర్ సిటిజన్స్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇటీవల "అక్షర కెరటం" తెలుగు దినపత్రికలో వచ్చిన గోమాత కన్నీటి కథ వార్తకు బ్రాహ్మణ సంఘాలు గట్టిగానే స్పందించారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ శాఖాధికారి గణపతిరావుకు ఈ విషయమై వినతి పత్రంతో పాటు అక్షరకెరటం పత్రికలో వచ్చిన వార్త కాపీ కూడా అందజేసారు. ఈ సందర్భంగా గోమాత విశిష్టతను, గోమాత పడుతున్న ఇబ్బందులను డిఆర్వోకు వారు వివరించారు. విజయనగరంలో కొండవెలగాడ దగ్గర గోశాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలంలో తక్షణమే నిర్మాణాన్ని చేపట్టాలని, రోడ్లపై అనాధలుగా తిరుగుతున్న గోవులను అక్కడికి తరలించి వాటి సంరక్షణను చూడాలని, హిందువుల ఆరాధ్య దైవమైన గోమాతకు ప్రాణభిక్ష పెట్టాలని కోరారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న గాంధీ విగ్రహం దగ్గర విలేకరులతో

మాట్లాడుతూ వేదంలో గోమాత సకల దేవతా స్వరూపం అన్నారు కాబట్టి గోమాతను రక్షించాలి అని ఒకే ఒక్క పిలుపుతో సోమవారం వివిధ బ్రాహ్మణ సంఘాలు ఇక్కడకు వచ్చాయని చెప్పారు. గోవధను నిషేధించినప్పటికీ, ఇంకా అది నిరాటంకంగా సాగుతోందని, గోవులను కబేళాలకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని నిరోధించడానికి ప్రత్యేకమైన టీమ్ లను ప్రభుత్వం ఏర్పాటుచేసి, గోసంరక్షణ చేయాలని సూచించారు. యజమానుల నిర్లక్ష్యం కారణంగా గోవులు రోడ్లపై తిరుగుతూ, తినడానికి ఆహారం లేక ప్లాస్టిక్ వ్యర్థాలను తింటూ అర్థాంతంగా ప్రాణాలు విడిస్తున్నాయని అన్నారు. వీటిని నిరోధించడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారు కోరారు. గోమాతను జాతీయ సాధు జంతువుగా ప్రకటించాలని నినాదాలు చేశారు. అనంతరం అక్కడి నుంచి పోలీస్ సూపరింటెంట్ కార్యాలయంకు చేరుకొని, అక్కడ జరుగుతున్న స్పందన కార్యక్రమంలో ఎస్పీ ఎం. దీపికా పాటిల్ ను కలిసి గోవులు పడుతున్న ఇబ్బందులను వారు వివరించి, వాటిని రక్షించాలని వినతి పత్రం అందజేశారు. జిల్లాలో గోమాత పరిస్థితి దయనీయంగా ఉందని, వాటి కోసం కనీసం పట్టించుకునే నాథులు లేరని, యజమానుల నిర్లక్ష్యం కారణంగా రోడ్లపై అనాధలుగా తిరుగుతూ అర్థాకలితో మరణిస్తున్న గోవులు సంఖ్య గణనీయంగా పెరుగుతూనే వస్తోందని సంఘ నాయకులు ఎస్పీ కు వివరించారు. ఇది మహా పాపమని, ఇది లోక వినాశనానికి దారితీస్తుందని అన్నారు. వాటికి నిలువ నీడ లేక యజమానుల నిర్లక్ష్యంతో, రోడ్లపై తిరుగుతూ ప్రమా దాలకు గురవుతున్నాయని వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు. ఇప్పటికే మన జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు వాహనాలలో అక్రమంగా గోవులను తరలిస్తున్నారని, వాటిని నిరోధించేందుకు ఒక మొబైల్ పోలీస్ టీమ్‌ను నియమించాలని కోరారు. గోమాతల సంరక్షణ కోసం, తద్వారా సకలమానవాళికి శాంతి సౌభాగ్యాల కొసం మీరు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంఘ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరపు శ్రీనివాస్, అక్షరకెరటం పత్రిక సంపాదకులు కె.జే.శర్మ, పవర్ దిన పత్రిక న్యూస్ ఎడిటర్ మంత్రి ప్రగడ రవికుమార్, అల్లంరాజు కామేశ్వర శర్మ, రామాయణం సత్యనారాయణ, బి.సన్యాసి రాజు, చామర్తి ప్రసాద్, రాపాక చంద్ర శేఖర్, సరివల్లి శ్రీనివాస్, వంకాయలపాటి శ్రీనివాస్, ఓలేటి రమణ, భాను రాజా, వి.గంగరాజు, కె.పవన్ కుమార్, కందాల సాయిబాబా, పి.సరోజిని, ఎస్.మల్లి కార్జున, ఎస్. సూర్యనారాయణ, ఎ.బసవ మూర్తి, టి.వి. సత్యనారాయణ, ఆర్.డి.వి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరైతు ఈ క్రాఫ్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి

వ్యవసాయ శాఖ అధికారి శ్రావణి తేజ

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలం లో గల 29 పంచాయతీలకు చెందిన రైతులు ఈ క్రాఫ్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రావణి తేజ అన్నారు. సోమ వారము నాడు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ్ తేజ మాట్లాడుతూ పంట నమోదును జియో కో ఆర్డినేట్స్ ద్వారా ఇంతవరకు 871 ఎకరాలు పూర్తి చేయ డం జరిగిందని అన్నారు. ఈ క్రాప్ 1978 హెక్టర్లు కు పూర్తి చేయవలసి ఉన్నది అని చెప్పడం జరిగింది. రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు రైతులుకు సకాలంలో అందు బాటులో సిబ్బంది ఉంచాలని చెప్పడం జరిగింది. అనంతరం వీఏఏ, విహెచ్ఏ, పిఇఓ సూచించారు జరిగింది. మండలంలో ఉన్న సుమారుగా 9 పురుగుల మందులు షాపులను తనిఖీ చేశామన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో సోమ వారం కూనాయవలస గ్రామ పంచాయితీలో విద్యుత్ సంబంధించి పంచాయతీ నందు గల హేమ్లెట్ గ్రామ మైన జన్యవలస గ్రామ పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలను మండల ఎలక్ట్రికల్ ఏఈ గ్రామానికి విచ్చేసి పంచాయితీ సర్పంచ్ బోడెలా విజయబాబు సమక్షంలో వైస్ ప్రెసిడెంట్ మరడాని యమునా కలియతిరిగి గ్రామ విద్యుత్ సమస్యలను తెలుసుకున్నారు అలాగే కూనాయ వలస గ్రామంలో ఉన్న డ్యామేజ్డ్ పోల్స్ గుర్తించడం జరిగింది. వీటిపై ఏఈ పై అధికారులకు తెలియజేసి తక్షణమే పనులు చేపడతామని తెలియజేసియున్నారు.

రూ.31 వేలు ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణానికి చెందిన ఆర్థికంగా వెనుకబడిన కడిమిశెట్టి వెంకటరత్నం కుమార్తె చంద్రకళ వివాహం నిమిత్తం సోమవారం జిల్లా ఆర్యవైశ్య మిత్రుల చారిటీ గ్రూప్ రూ.31 వేలు నగదు, బట్టలు అందజేశారు. విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి మాచర్ల చంద్రశేఖర్ గుప్తా పెండ్లి కుమార్తెకు బంగారు శతమానం అందించారు. ఈ సందర్భంగా గ్రూప్ అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్ మాట్లా డుతూ పట్టణంలో చారిటీ గ్రూప్ ద్వారా విద్య, వివాహం, వైద్యం కోసం ఏ ఒక్కరూ ఇబ్బంది పడ కుండా తగిన ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యదర్శి డిమ్స్ రాజు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కందుల సంతోష్, సముద్రాల నాగరాజు, కుమార్, ఏ.వి.కృష్ణా రావు, గుంపిన నారాయణరావు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్‌కు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - బెలగాం : జిల్లాలో గల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్‌కు దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమి కోన్నత పాఠశాలలలో పనిచేస్తున్న అర్హత కలిగిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల నుండి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు నమూనాను సంబంధిత మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో పొందవచ్చునని తెలిపారు. ఉపాధ్యాయ /ప్రధానోపాధ్యాయ సర్వీసు 15 సంవత్సరములు కలిగి , జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ పొంది, ఎటువంటి క్రమశిక్షణా చర్యలు లేని ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్స్ కు అర్హులని తెలిపారు. ఆసక్తి,అర్హత కలిగిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సంబంధిత మండల విద్యాశాఖాధికారి/ ఉప విద్యాశాఖాధికారి వారి ద్వారా ఆగష్టు 22 తేది లోగా దరఖాస్తులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించవలసినదని ఆయన పేర్కొన్నారు.

చెత్తనుండి సంపద తయారీ కేంద్రాలను ఉపయోగించాలి

విశాలాంధ్ర - మెరకముడిదాం : పంచాయతీల్లో నిర్మించిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలును ఉపయోగించే విధంగా గ్రామ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ బి.రత్నం కోరారు. సోమవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో గ్రామకార్యదర్శులు, ఇంజ నీరింగ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి ఓఎం. రత్నం మాట్లా డుతూ గ్రామంలో సేకరించిన తడి చెత్త, పొడి చెత్తలును సేకరించి చెత్త నుండి సంపాద తయారీ కేంద్రా లకు తరలించేదుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ గ్రామ్ స్వరాజ్ వెబ్సైట్‌లో 2022-23 సంవత్సరంనకు సంబందించిన పంచాయతీ వివరాలును అప్‌లోడ్ చెయ్యాలని అన్నారు. కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మించుట కొరకు పంచాయితీ వారీగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. పంచాయతీ స్థాయిలో ఐదు కమిటీలు వేయాలని తెలిపారు. సహజ వనరులు నిర్వహణ కార్యాచరణ, మానవ వనరులు కార్యాచరణ, జీవనోపాధి స్వయం సహాయక, ఆర్థిక కార్యాచరణ, పనులు మౌలిక వసతులు అభివృద్ధి కార్యాచరణ కమిటీలు వేయాలని తెలిపారు. ఈ కమిటీలకు సర్పంచ్ చైర్మన్, కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. హౌసింగ్ బిల్లులు పెండింగ్ ఉంటే మంజూరు చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఎం.వాసుదేవరావు, గృహనిర్మాణ శాఖ ఏఇ వెంకటరమణ, ఎంఇఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాకా రాజారావు ఆదర్శ ప్రాయుడు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఎస్.సి.ల సంక్షేమం,ఐక్యత కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి డాక్టర్ పాకా రాజారావు ఆదర్శ ప్రాయుడు అని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "జీవబంధు" లోగీశ రామకృష్ణ అన్నారు. సోమవారం రింగ్ రోడ్డు వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర ఉన్న పాకా రాజారావు విగ్రహం వద్ద ఆయన జయంతి సభ జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లోగీశ రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఎస్. సి.ల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు, పోరాటాలు నిర్వహించారన్నారు. అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహ స్థాపన స్థలం మంజూరు కోసం పోరాడి సాధించారన్నారు. అంబేద్కర్ భవనం నిర్మాణానికి ప్రభుత్వాన్ని ఒప్పించారన్నారు. అంతేకాకా 6వ వార్డు కౌన్సిలర్ గా పనిచేసినప్పుడు బొంగ వీధిలో పాఠశాల నిర్మాణానికి తన సొంత స్థలం దానం చేశారు. ఉమ్మడి జిల్లాలో 200 అంబేద్కర్ విగ్రహాల స్థాపనకు కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. బి.జె.పి తరపున జనరల్ స్థానాల్లో ఎం.పి గా, ఎమ్మెల్యేగా పోటీ చేసి దళితుల సత్తా చూపించారన్నారు. తొలుత విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పాకా రాజారావు ఆశయాలు సాధిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పాడ పైడితల్లి, జిల్లా కార్యదర్శులు బోనెల దుర్గా ప్రసాద్, ఎద్దు మనోహర్, సిమ్మల శంకర్రావు, పాండ్రంకి రవి కుమార్ మహిళా నాయకులు రొంగలి సన్యాసమ్మ, గొండెలా పార్వతి, పీరుబండి కృష్ణమ్మ ఆదపాక సీతారత్నం తదితరులు పాల్గొన్నారు..

భవిష్యత్తుకు గ్యారంటీ చంద్రబాబు

టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ

విశాలాంధ్ర - బొండపల్లి : రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ చంద్రబాబు అని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు మండలంలోని బోండ పల్లి మధుర గెద్ద పేట గ్రామంలో ఆదివారం రాత్రి భవిష్యత్తుకు గ్యారెంటీ లో భాగంగా మహాశక్తి పథకంపై ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి మహిళలతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని రంగాలు పాలయిందని వ్యక్తం చేశారు సంక్షేమం అంటూనే పథకాలను కట్ చేస్తున్నారని అభివృద్ధి జాడేలేదని శివరామకృష్ణ విమర్శించారు 2024వ సంవత్సరం లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడం ద్వారా అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని గుర్తు చేశారు ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ల నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు తల్లికి వందనం ప్రతి తల్లికి ఏడాదికి 15 వేల రూపాయలు దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు యువ గళం నిధి కింద నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి అన్నదాతకు ఏడాదికి 20 వేల రూపాయలు ఇంటింటికి మంచినీరు తదితర పథకాలపై వివరించారు ఈ కార్యక్రమంలో మరుపల్లి సర్పంచ్ లంక రామలక్ష్మి పాతబగ్గం సర్పంచ్ లంక పద్మావతి రామన్నపేట సర్పంచ్ అరుణ మాజీ సర్పంచులు గోవిందరావు సత్తిబాబు పంచాయతీ వార్డు మెంబర్ ఆల్తి పోలమ్మ పార్టీ నాయకులు లంక సత్యనారాయణ లంక చిన్నమనాయుడు శ్రీనివాసరావు తాళ్లపూడి అప్పలనాయుడు మజ్జి గోవింద కర్రి ఆదినారాయణ ఆకలి గౌరినాయుడు తో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని నిర్వహించిన జిల్లా చిరంజీవి యువత

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లోని భాగంగా సోమ వారం జిల్లా చిరంజీవి యువత మరియు అంజనీపుత్ర చిరంజీవి బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకుడు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు (బాలు) స్థానిక గాజులరేగలో. మెయిన్ రోడ్ లో ఉన్న నారాయణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో శ్రీ శ్రీనివాస నర్సింగ్ హెూమ్,శ్రీ సాయి డాక్టర్స్ ప్లాజా సౌజన్యంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీ రాజ్, ప్రముఖ సంఘసేవకులు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాస్టారు ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మి లక్ష్మీరాజ్, ప్రకాశరావు మాస్టారు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి సేవకు ప్రతిరూపమని, అటువంటి చిరంజీవిని స్ఫూర్తితో ఇటువంటి ప్రజలకు మేలైన సేవా కార్యక్రమాలు చేయటం ఎంతో మేలుచేస్తాయని, చిరు అభిమానుల సేవలను కొనియాడారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇచ్చి, సుమారు రెండువందల మంది ప్రజలు వైద్యసేవలు వినియో గించుకున్న ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ లెనిన్ కుమార్, మేనేజర్ జె.విజయ్ కుమార్, హెడ్ నర్సులు వి.ఆదిలక్ష్మి, వి.భవాని, ఎస్.హైమా సేవలందించారు. కార్యక్రమంలో నారాయణ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిద నారాయణరావు, జిల్లా చిరంజీవి యువత ప్రతినిధులు, జనసేన యువ నాయకులు రవితేజ, ముదిలి శ్రీనివాసరావు, సన్నిధి మధు సూధనరావు, కళ్యాణ్, వాసు, చిన్న, పాల్గొన్నారు.

ఎంపీడీఓ ఎస్.రామకృష్ణకు ఘన సన్మానం

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ ఎంపీడీఓ జిల్లా ఇంచార్జ్ మంత్రి, జిల్లా కలెక్టర్‌ల చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన ఎంపీడీఓ ఎస్.రామకృష్ణని సన్మానించిన మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం, మహిళా సంరక్షణ కార్యదర్శులు, సర్వే అసిస్టెంట్లు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది కేక్ కటింగ్ చేయించి విధుల పట్ల అంకితభావం కలిగిన ఎంపీడీఓ రానున్న కాలంలో మరిన్ని అవార్డులు అందుకోవాలని, దేవుడు మంచి ఆరోగ్యం ప్రసాదించి ఇప్పటి లాగానే అధికా రులకు, నాయకులకు, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో వుంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని సిబ్బంది ఆకాంక్షిచడం జరిగింది. మరియు స్నేహభావం, కలుపుగోలు తనం కల్గిన ఎంపీడీఓ ని సన్మానించడం మా అదృష్టం అని వి.ఆర్.ఓ.ల సంఘం అధ్యక్షులు మరియు జిల్లా కార్యదర్శి ఎస్. నర్సినాయుడు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఏ.ఎన్. ఎమ్.లు, సర్వే అసిస్టెంట్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొని అభినందనలు తెలిపారు.

వాకర్స్ క్లబ్బులు సేవా తత్పరతకు ప్రతిరూపంగా నిలవాలని

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : వాకర్స్ క్లబ్బులు సేవా తత్పరతకు ప్రతిరూపంగా నిలవాలని వాకర్స్ గవర్నర్ కర్రోతు సత్యం పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఇక్కడి కంటోన్మెంట్ రైతు బజార్ వద్ద ఉన్న ఆఫీసర్స్ క్లబ్ లో థోష్నివాల్ వాకర్స్ క్లబ్ మాసంతపు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ సత్యం మాట్లాడుతూ నడక ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటైన వాకర్స్ క్లబ్బులు ఆయా ప్రాంతాలలో చేపడుతున్న సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ అయ్యాయని పేర్కొన్నారు. సామాజిక అవస రాలను గుర్తించి క్లబ్బు ప్రతినిధులు నిర్వహిస్తున్న సేవల వల్ల వాకర్స్ క్లబ్ ప్రతిష్ట పెరిగిందన్నారు. డిప్యూటీ గవర్నర్ ముళ్ళపూడి సుభద్ర దేవి వాకర్స్ సేవా క్యాలెండర్లో పేర్కొన్న ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ఈ ఏడాది సేవలలో ముందు నిలిచారని ప్రశంసించారు. వాకర్స్ గవర్నర్గా సేవలందించే అవకాశం సుభద్రా దేవికి కలగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ డి.జి. ముళ్ళపూడి సుభద్రా దేవి తో పాటు ప్రముఖ రచయిత్రి చివుకుల శ్రీలక్ష్మిని క్లబ్ ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు పూర్వపు గవర్నర్ ఫోర్ ఎస్.రాజు, కొత్తలి ఎర్రి నాయుడు, శ్రీరామ్ మూర్తి, పప్పు విశ్వనాథం, సిహెచ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

అండర్ 19 షటిల్ విజేతలుగా పంట్ల బ్రదర్స్

విశాలాంధ్ర - కురుపాం : ఇటీవల రాయఘడ సద్భావన ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో కురుపాం శివ్వాలవీధికి చెందిన పంట్ల అభిరామ్(అండర్19)పంట్ల. చక్రవర్తి (అండర్ 15)విజేతలుగా నిలిచారు. రాయగడ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ రావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీ లలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ విజేత లుగా నిలవాలని కోరారు. అభిరామ్ ,చక్రవర్తి ల తండ్రి నాగభూషణ్ సీనియర్ షటిల్ క్రీడా కారుడు ,జెమ్స్ క్లబ్ మెంబర్ .ప్రస్తుతం జె.కె పేపర్ మిల్లు లో వనిచేస్తూ జె.కె షటిల్ క్లబ్ కోచ్ గా వ్యవహరిస్తున్నారు.వీరిద్దరి ని జెమ్స్ క్లబ్ సభ్యులు అభినందించారు.

మూడో విడత ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - సీతంపేట : డైరెక్టర్ ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశానుసారం 2023 ఆగస్టు ఐటిఐ లో మిగిలి ఉన్న సీట్లకు మూడవ విడత ఐటిఐ ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ గోపాలకృష్ణ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేవారు %₹ఇ.ూాజూ.న్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా ఈనెల 27వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, అదేవిధంగా 28వ తేదీన జిల్లాలో ఇతర ప్రభుత్వ ఐటిఐ లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు. రెండు సంవత్సరాలు కోర్సులు ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్ మోటార్ వెహికల్, మరియు ఒక సంవత్సరం కోర్సు డ్రెస్ మేకింగ్, కంప్యూటర్ కోర్సులకు ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ 10వ తరగతి మార్కులు లిస్ట్, కుల ధృవీకరణ పత్రం, బదిలీ సర్టిఫికెట్, ఈడబ్ల్యూఎస్, ఆధార్ కార్డులు ఒరిజినల్ తో సీతంపేట ప్రభుత్వ ఐటిఐ నందు హాజరు అవ్వాలని తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం : ఈ నెల 25వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయనగరం జిల్లా మెంటాడ వద్ద గిరిజన విశ్వ విద్యాలయం శంకుస్థాపన చేసేందుకు విచ్చేయుచున్నందున విజయవంతానికి అందరూ సహకరించాలని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర కోరారు. సోమవారం సాలూరు మున్సిపల్ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బస్సులను ఏర్పాటు చేయాలని ప్రజా రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీస్, రవాణా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ముఖ్యమంత్రి బహిరంగ సభ ప్రాంగణం వద్ద గిరిజన సంస్కృతీ, సంప్రదాయాలు ప్రతిబింబించేలా నృత్య ప్రదర్శనలు ఉండాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు శ్రీనివాస్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకట్రావు, ఐటిడిఎ ఎపిఓ మురళి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పెద్దింటి కిరణ్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి సి. మల్లికార్జున రెడ్డి, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి టి. శాంతీశ్వరరావు, తహశీల్దార్ బాల మురళీకృష్ణ, సర్కిల్ ఇన్ స్పెక్టర్లు శ్రీనివాసరావు, ధనుంజయనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ బుకింగ్ వెంటనే పూర్తి చేయాలి : మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ

విశాలాంధ్ర - వంగర : మండలంలో ఈ క్రాప్ బుకింగ్ ను వెంటనే పూర్తి చేయాలని ఎంపీపీ సురేష్ ముఖర్జీ, జెడ్పీటీసీ ప్రతినిధి కే.సుదర్శన రావు,మండల వైస్ ఎంపీపీ కిమిడి ఉమామహేశ్వర రావుకోరారు. సోమవారం నాడు వంగర మండల సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో వారు సూచించారు. మండలంలో ఇంతవరకూ క్రాప్ బుకింగ్ ఎంతవరకు వచ్చిందని వారు ఏవో కన్న బాబునును వారుప్రశ్నించారు. మండలంలో ఇంతవరకూ ఈక్రాప్ బుకింగ్ 36 శాతం పూర్తియిందని ఏవో సమావేశానికి తెలియ జేశారు.దీనికి ఎంపీపీ ఈక్రాప్ బుకింగ్ ఎందుచేత ను ఇంత ఆలస్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఆలస్యం చేయలేదని ఇంకనూ క్రాప్ బుకింగ్ 64 శాతం చేయవలసి ఉందని చెప్పారు. దీనిని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయగలరానని ఎంపీపీ ఆయన ప్రశ్నించారు.అంతే కాకుండా ఉన్నటు వంటి వారం రోజుల్లో పూర్తిచేసే లా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ క్రాప్ బుకింగ్ సకాలంలో పూర్తి చేయని ఎడల రైతులు నష్టపోయే ప్రమాదం ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితిలో ఈ క్రూప్ బుకింగ్ పూర్తి చేయాలని వారు పదే, పదె హెచ్చరించారు. దీనికి ఏవో కన్నబాబు సమాధానం ఇస్తూ మండలంలోఈ క్రాప్ బుకింగ్ కు వచ్చేనెల 15 వరకూ సమయం ఉందని ఏవో కన్నబాబు వివరించారు. అంతే కాకుండా ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేయటానికి విలేజ్ అగ్రికల్చర్ అస్సిటెంట్

లతో సోమవార మధ్యాహ్నం సమీవేశం ఏర్పాటు చేసి,సకాలంలో రుతులకు ఇబ్బందులు లేకుండా క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని వారికి అదేశాలు జారీ చేశారు. అంతే కాకుండా గ్రామాల్లో రైతులు రైతు భరోసా కేంద్రానికి వెల్లి వారి పాస్ పుస్తకాలను, ఆధార్ కార్డును, తీసుకొని వెళ్లాలని, అంతే కాకుండా ప్రతీ రైతు ఈకెవైసీ తప్పని సరిగా చేసుకోవా లని రైతులకు తెలియ జేస్తూ, విఏఎ లు ప్రతీ రైతు ఈకెవైసీ తప్పని సరిగా చేసుకోవాలని రైతులకు తెలియ జేస్తూ, విఏఎలు స్వంతంగా భూమి మీదకు వెల్లి రైతు వేసింపంటను పరిశీలిస్తా రనీ తెలియ జేస్తూ, విఏఎలు కూడా ఈ క్రాప్ బుకింగ్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విలేజ్ అగ్రికల్చరల్ అస్సిటెంట్‌లకు అదేశాలు ఇచ్చినట్లు ఏవోకన్నబాబు తెలిపారు. మండలంలో సీజనల్ వ్యాధుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో అవసరం మైన చర్యలు చేపడుతున్నట్లు డాక్టర్ సిహెచ్ జ్యోతి సమావేశంలో చెప్పారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు డెంగ్యూ జ్వరాలు, మలేరియా తదితర వ్యాధుల మీదను సర్వే కూడా చేస్తున్నట్లు వివరించారు. హాస్పటల్లో కుక్క కాటు, పాముకాటుకు సంబంధించి వ్యాక్సిన్ ఉంచాలని ఎంపీపీ సురేష్ డాక్టర్ జ్యోతిని కోరారు. మండలానికి రెండు 104 వాహనాలు ఉన్నాయని, వీటిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని డాక్టర్ జ్యోతి కోరారు. మండలంలో విద్యుత్ సమస్యతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఎప్పుడు కరెంట్ వస్తుందో, పోతుందో తెలియని పరిస్థితి ఉండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ ఈ సమావేశంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు విద్యుత్ ఏఈ ను ప్రశ్నించారు. దీనికి ఏఈ వినయ్ కుమార్ సమా ధానం ఇస్తూ కరెంట్ సప్లై మీదనుంచి అప్పుడప్పుడు నిలిచి పోవటం వల్ల నే అలా జరుగుతుందని, ఇక్కడ సమస్య కాదని ఆయన వివరించారు. కోపరిటివ్ బ్యాంకు నిర్మాణానికి అవసరమై స్థలాన్ని. కేటాయించాలని సెంట్రల్ బ్యాంకు చైర్మెన్ మరిశర్ల విజయ లక్ష్మి కోరారు. దీనికి స్థలం మూడు సెంట్లు స్థలం కేటాయించి నట్లు ఎంపీపీ సురేష్, తహశీ ల్దార్ ఐజాక్ తెలిపారు. మండలంలో ఆయిల్ ఫామ్ పంటల ను వేయాలని, ఈ మొక్కలకు సబ్సిడీ మీదను ఇవ్వను న్నట్లు హర్టి కల్చరల్ జిల్లా సంచాలకులు ఎం.ఉమామహేశ్వరి తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడివో వి.శ్రీనివాసరావు, తహశీల్దార్ ఐజాక్, అస్సి టెంట్ ఇంజినీర్లు సూర్య నారాయణ, ఆనంద రావు పలు గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు తదితరులు హాజరయ్యారు.